Hackensack Meridian *Health*
JFK Medical Center

| | |
|---|---|
| **పాలసీ రకం:** | **డిపార్ట్‌మెంటల్** |
| **ఫెసిలిటీ:** | **JFK మెడికల్ సెంటర్ & జాన్సన్ రీహాబిలేషన్ ఇనిస్టిట్యూట్** |
| **పాలసీ టైటిల్:** | **ఫైనాన్షియల్ అసిస్టెన్స్ పాలసీ & బిల్లింగ్/కలెక్షన్ పాలసీ** |
| **అమల్లోనికి వచ్చే తేదీ:** | **04/06/2018** **సవరించబడ్డతేదీ: 04/06/2018** |

## ఆర్థిక సాయం పాలసీ

### I. ఉద్దేశ్యం

JFK హెల్త్ సర్వీస్ ఇంక్, ఇందులో JFK మెడికల్ సెంటర్ మరియు జాన్సన్ రీహాబిలిటేషన్ ఇనిస్టి ట్యూట్ (సంయుక్తంగా, "JFK"), మన కమ్యూనిటీలకు అధిక నాణ్యత కలిగిన ఆరోగ్య సంరక్షణ అందించేందుకు కట్టుబడి ఉంటుంది మరియు రోగులు అందరూ అత్యావశ్యకమైన ఎమర్జెన్సీ మరియు ఇతర వైద్యపరంగా అవసరమైన ఆరోగ్య సంరక్షణ సేవలను వారు చెల్లించే సామర్థ్యంతో సంబంధం లేకుండా పొందేలా చూడటానికి తపన పడతాం.

### II. పాలసీ:

ఈ ఆర్థిక సాయం పాలసీ ("FAP") JFK కొరకు ఆర్థిక సాయం పాలసీలు మరియు విధానాలను ఉల్లేఖిస్తుంది. ఈFAPకి అనుగుణంగా, ఆరోగ్య సంరక్షణ అవసరాలను బీమా చేయని, తక్కువ బీమా చేయబడ్డ, ఇతర ప్రభుత్వ సాయానికి అర్హత లేనివారు, లేదా వ్యక్తిగత ఆర్థిక పరిస్థితికి అనుగుణంగా అత్యవసర లేదా ఇతర వైద్య సంరక్షణ సేవల కొరకు మరోవిధంగా చెల్లింపులు జరపలేని వారికి ఆర్థిక సాయం అందించేందుకు JFK కట్టుబడి ఉంది.

ఎలాంటి వివక్ష లేకుండా, ఆర్థిక సాయం కొరకు వారు అర్హులా లేదా చెల్లించే సామర్థ్యం ఉన్నదా అనే దానితో సంబంధం లేకుండా అత్యవసర వైద్య పరిస్థితుల కొరకు JFK సంరక్షణ అందిస్తుంది. వైద్య స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించడం మరియు చికిత్స కొరకు అత్యవసర విభాగానికి వచ్చే ఏ వ్యక్తి కొరకు అయినా అత్యవసర వైద్య పరిస్థితిని స్థిరీకరించడం కొరకు అవసరమైన తదుపరి చికిత్స వంటి వాటి కొరకు 1986నాటి ఫెడరల్ ఎమర్జెన్సీ మెడికల్ ట్రీట్‌మెంట్ మరియు యాక్టివ్ లేబర్ ట్రాన్స్‌పోర్ట్ యాక్ట్ ("EMTALA") మరియు EMTALA నిబ:ధనలకు పాటించడం అనేది JFK యొక్క పాలసీ. అత్యవసర వైద్య పరిస్థితి కొరకు చికిత్స పొందడానికి ముందు రోగులు చెల్లించాలని ఎమర్జెన్సీ డిపార్ట్‌మెంట్ డిమాండ్ చేయడం లేదా ఎమర్జెన్సీ డిపార్ట్‌మెంట్‌లో రుణ సేకరణ కార్యక్రమాలకు అనుమతించడం లేదా వివక్ష లేని విధంగా అత్యవసర సంరక్షణ అందించడంలో జోక్యం కలిగించే కార్యక్రమాలు వంటి వాటి ద్వారా అత్యవసర సాయం కోరే రోగులను నిరుత్సాహ పరిచే కార్యక్రమాల్లో JFK నిమగ్నం కాదు.

ఎమర్జెన్సీ మరియు వైద్యపరంగా అవసరమైన వైద్య సంరక్షణ సేవల కొరకు మాత్రమే ఆర్థిక సాయం లభ్యం అవుతుంది.. దీనికి అదనంగా, JFK యొక్క ఆసుపత్రి ఫెసిలిటీ లోపల అందించబడే అన్ని సేవలు కూడా JFK ఉద్యోగులు ద్వారా అందించబడవు మరియు అందువల్ల ఈ FAP కింద కవర్ కాకపోవచ్చు. JFK హాస్పిటల్

Hackensack Meridian *Health*
JFK Medical Center

ఫెసిలిటీస్‌లో అత్యవసర లేదా ఇతర వైద్యపరంగా అవసరమైన ఆరోగ్య సంరక్షణను అందించే ప్రొవైడర్‌ల జాబితా కొరకు దయచేసి అనుబంధం A రిఫర్ చేయండి. ఈ FAP కింద ఏ ప్రొవైడర్‌లు కవర్ అవుతున్నారు మరియు ఎవరు కావడం లేదు అనే విషయాన్ని ఈ అనుబంధం పేర్కొంటుంది. ఒకవేళ అవసరం అయితే, ప్రొవైడర్ లిస్ట్ ప్రతి మూడు నెలలకు ఒకసారి సమీక్షించబడుతుంది మరియు అప్‌డేట్ చేయబడుతుంది.

## III. <u>నిర్వచనాలు:</u>

ఈ FAP యొక్క ప్రయోజనం కొరకు, దిగువ పదాలు దిగువ పేర్కొన్న విధంగా నిర్వచించబడ్డాయి:

సాధారణంగా బిల్లు చేయబడే మొత్తాలు *("AGB")*: అంతర్గత రెవిన్యూ కోడ్ సెక్షన్ 501(r)(5)కు లోబడి, అత్యవసర లేదా ఇతర వైద్యపరంగా అవసరమైన సంరక్షణ విషయంలో, FAP- అర్హత కలిగిన రోగులను అటువంటి సంరక్షణ కవర్ చేసే బీమా కలిగిన దాని కంటే వ్యక్తుల నుంచి అధికంగా వసూలు చేయబడదు.

*AGB* శాతం: FAP కింద సాయం పొందడానికి అర్హత కలిగి ఉన్న వ్యక్తికి ఏదైనా అత్యవసర లేదా ఇతర వైద్యపరంగా అవసరమైన సంరక్షణ అందించడం కొరకు AGBని తెలుసుకోవడం కొరకు ఆసుపత్రి ఫెసిలిటీ ఉపయోగించే స్థూల ఛార్జీల శాతం.

అప్లికేషన్ పీరియడ్: ఒక వ్యక్తి ఆర్థిక సాయం కొరకు అప్లై చేయడానికి కాలపరిమితి. IRC §501(r)(6)లో ఉల్లేఖించబడ్డ ప్రమాణాలను సంతృప్తి పరచడం కొరకు, ఆర్థిక సాయం అప్లై చేయడం కొరకు మొదటి పోస్ట్ డిశ్చార్ బిల్లింగ్‌ని ఆ వ్యక్తికి అందించబడ్డ తేదీ నుంచి ఒక (1) సంవత్సరం వరకు JFK అనుమతిస్తుంది.

అర్హత ప్రమాణం: రోగి ఆర్థిక సాయం కొరకు అర్హత కలిగి ఉంటాడా లేదా అని తెలుసుకోవడం కొరకు ఈ FAP (మరియు ప్రక్రియ ద్వారా మద్దతు ఇవ్వండి)లో రూపొందించబడ్డ ప్రమాణం.

అత్యవసర వైద్య పరిస్థితులు : సోషల్ సెక్యూరిటీ యాక్ట్ (42 U.S.C. 1395dd) యొక్క సెక్షన్ 1867 యొక్క అర్థంలోపల నిర్వచించబడ్డది

అసాధారణ కలెక్షన్ చర్యలు *("ECAs")*: వేతనాల నుంచి మినహాయింపు, ఆస్తులపై ధారణ విధించడం మరియు క్రెడిట్ ఏజెన్సీలకు నివేదించడం తో సహా అయితే వాటికే పరిమితం కాకుండా అన్ని చట్టపరమైన లేదా న్యాయపరమైన ప్రక్రియలు. వ్యక్తుల యొక్క రుణాన్ని మరో పక్షానికి విక్రయించడం, నివాసాలపై ధారణ, అరెస్ట్‌లు, బాడీ అటాచ్‌మెంట్‌లు, లేదా ఇతర ఇదేవిధంగా కలెక్షన్ ప్రక్రియలు ECAల్లో చేర్చబడతాయి.

ఆర్థిక సాయం: డబ్బు, రుణాలు, పన్నుల్లో మినహాయింపు రూపంలో వ్యక్తి లేదా సంస్థకు అధికారిక సాయం అందించబడుతుంది. ఈ FAPకు అనుగుణంగా, ఒకవేళ వారు స్థాపించబడ్డ ప్రమాణాలను చేరుకున్నప్పుడు మరియు అర్హులు అని తెలుసుకున్నప్పుడు రోగికి ఉచిత లేదా డిస్కౌంట్‌తో కూడిన లేదా వైద్యపరంగా అవసరమైన వైద్య సంరక్షణ అందించబడుతుంది.

కుటుంబం: జనాభా లెక్కల బ్యూరో నిర్వచనాన్ని ఉపయోగించి, ఇద్దరు లేదా అంతకంటే ఎక్కువ మంది వ్యక్తులు కలిసి జీవిస్తూ, పుట్టుక, వివాహం లేదా దత్తత ద్వారా సంబంధం ఉన్న ఒక గ్రూపు అంతర్గత రెవిన్యూ సర్వీస్ రూల్స్

Hackensack Meridian *Health*
JFK Medical Center

ప్రకారంగా, ఒకవేళ వారి ఆదాయపన్ను రిటర్న్‌లపై ఆధారపడివారినవారిగా ఎవరినైనా క్లెయిం చేసినట్లయితే, ఆర్థిక యొక్క ప్రొవిజన్ ఉద్దేశ్యాల కొరకు ఆధారపడినవారికిగా వారిని పరిగణించవచ్చు.

కుటుంబ స్థూల ఆదాయం: జనాబా లెక్కల బ్యూరో నిర్వచనం ఉపయోగించి కుటుంబ స్థూల ఆదాయం లెక్కించబడతుంది, దారిద్య మార్గదర్శకాలను లెక్కించేటప్పుడు దిగువ ఆదాయం ఉపయోగించబడుతుంది;

- ఆదాయ సంపాదనలు, నిరుద్యోగ పరిహారం, వర్కర్ల పరిహారం, సోషల్ సెక్యూరిటీ, అనుబంధ సెక్యూరిటీ ఆదాయం, పబ్లిక్ సాయం, వెటరన్స్ పేమెంట్‌లు, సర్వైవర్ బెనిఫిట్‌లు, పెన్షన్ లేదా రిటైర్‌మెంట్ ఆదాయం, వడ్డీ, డివిడెంట్‌లు, అద్దెలు, రాయల్టీలు, ఎస్టేట్‌ల నుంచి ఆదాయం, విద్యా సాయం, భరం, పిల్లల మద్దతు, కుటుంబానికి వెలుపల సాయం, మరియు ఇతర చిల్లర వనరులు;
- ఫుడ్ స్టాంప్‌లు మరియు హౌసింగ్ సబ్సిడీలు వంటి నో క్యాష్ బెనిఫిట్ లెక్కలోనికి తీసుకోబడవు;
- పన్నులకు ముందు ప్రాతిపదికను తెలుసుకోబడుతుంది;
- కాపిటల్ గెయిన్‌లు లేదా నష్టాలు మినహాయించబడతాయి; మరియు
- ఒకవేళ ఒక వ్యక్తి కుటుంబంతో నివసిస్తున్నట్లయితే, మొత్తం కుటుంబసభ్యుల ఆదాయంతో సహా (బంధువులు కానివారు, అంటే హౌస్ మేట్‌లు, లెక్కించబడదు)

*FAP-అర్హత:* ఈ పాలసీ కింద పూర్తి లేదా పాక్షిక ఆర్థిక సాయానికి అర్హత కలిగిన వ్యక్తులు.

ఫెడరల్ ప్రావర్టీ లెవల్ *("FPL")*: ఆదాయ స్థాయి లెక్కింపు వార్షికంగా డిపార్ట్‌మెంట్ ఆఫ్ హెల్త్ మరియు హ్యూమన్ సర్వీసెస్ ద్వారా జారీ చేయబడుతుంది. ఆర్థిక సాయం కొరకు అర్హతను నిర్ధారించడం కొరకు ఫెడరల్ ప్రావర్టీ లెవల్స్ ఉపయోగించబడతాయి.

స్థూల ఛార్జీలు:వైద్య సంరక్షణ కొరకు ఆసుపత్రి ఫెసిలిటీ యొక్క పూర్తి, స్థాపించబడ్డ ధరలను ఏదైనా కాంట్రాక్చువల్ అలవెన్స్‌లు, డిస్కౌంట్‌లు లేదా మినహాయింపులు అప్లై చేయడానికి ముందు రోగుల నుంచి స్థిరంగా మరియు ఏకరీతిగా ఛార్జ్ చేయబడుతుంది.

వైద్యపరంగా అవసరమైన సేవలు: ఒక అస్వస్థత, గాయం, వ్యాధి లేదా దాని యొక్క రోగలక్షణాల మదింపు ఉద్దేశ్యం కొరకు రోగికు అందించబడేందుకు వివేచనతో కూడిన క్లినికల్ జడ్జిమెంట్ అమలు చేసే వైద్యుడి ద్వారా అందించబడే ఆరోగ్య సంరక్షణ సేవలు మరియు అవి: (a) వైద్యవిధానాల యొక్క సాధారణంగా ఆమోదించబడ్డ ప్రమాణాలకు అనుగుణంగా; (b) వైద్యపరంగా సముచితమైనది; మరియు (c) ప్రాథమికంగా రోగి యొక్క సౌకర్యానికి కాకుండా.

నోటిఫికేషన్ కాలం: 120-రోజుల కాలం, 1వ పోస్ట్ డిశ్చార్జ్ బిల్లింగ్ స్టేట్‌మెంట్ తేదీనాడు ప్రారంభం అవుతుంది, ఇందులో రోగికి విరుద్ధంగా ఎలాంటి ECAలను నిమగ్నం చేయకపోవచ్చు.

ప్లెయిన్ లాంగ్వేజ్ సారాంశం *("PLS")*: ఈ FAP కింద JFK వైద్య సాయం అందిస్తుంది మరియు స్పష్టంగా, వివేచనతో కూడిన మరియు తేలికగా అర్థం చేసుకునేవిధంగా అదనపు సమాచారం అందించబడుతుందని వ్యక్తి తెలియజేసే రాతపూర్వక ప్రకటన.

Hackensack Meridian *Health*
JFK Medical Center

తక్కువ బీమా ఉన్నవారు: రోగికి కొంత మేరకు బీమా లేదా తృతీయపక్ష సాయం ఉండవచ్చు అయితే వారి ఆర్థిక సామర్థ్యాన్ని మించిన అవుట్ ఆఫ్ ప్యాకెట్ వ్యయాలు ఉండటం.

బీమా లేనివారు: రోగికి తన చెల్లింపు బాధ్యతలను నెర్చవేర్చడంలో సాయపడటానికి ఎలాంటి స్థాయి బీమా లేదా తృతీయ పక్ష సాయం లేదు.

## IV. ఆర్థిక సాయం అర్హత ప్రమాణం:

బీమా లేని మరియు తక్కువ బీమా ఉన్నరోగులకు సహాయపడటం కొరకు JFK వివిధ ఆర్థిక సాయం కార్యక్రమాలను అందిస్తోంది. దిగువ చేర్చబడ్డ ఆర్థిక సాయం కార్యక్రమాలు ఒకవేళ వారు స్థాపించబడ్డ ప్రమాణాలను చేరుకున్నప్పుడు మరియు అర్హులు అని తెలుసుకున్నప్పుడు వ్యక్తికి ఉచిత లేదా డిస్కౌంట్‌తో కూడిన లేదా వైద్యపరంగా అవసరమైన వైద్య సంరక్షణ సేవలు అందిస్తాయి.

### న్యూ జెర్సీ కేర్ పేమెంట్ అసిస్టెన్స్ ప్రోగ్రామ్ ("ఛారిటీ కేర్")

ఛారిటీ కేర్ అనేది న్యూ జెర్సీ కార్యక్రమం, ఇది న్యూ జెర్సీరాష్ట్రంలోని తీవ్ర సంరక్షణ ఆసుపత్రుల వద్ద ఇన్‌పేషెంట్ మరియు అవుట్‌పేషెంట్ సర్వీస్‌లను అందుకునే రోగులకు లభ్యం అయ్యే ఉచిత లేదా డిస్కౌంటెడ్ సంరక్షణ ఇది. అవసరమైన అత్యవసర లేదా ఇతర వైద్యపరంగా అవసరమైన సంరక్షణ కొరకు మాత్రమే ఆసుపత్రి సాయం మరియు తగ్గించబడ్డ ఛార్జీల సంరక్షణ అందించబడుతుంది.

ఇన్‌పేషెంట్ లేదా అవుట్‌పెషెంట్ రీహాబిలిటేషన్ సర్వీస్‌కొరకు ఛారిటీ సంరక్షణ అందుకోవడానికి జాన్సన్ రీహాబిలిటేషన్ ఇనిస్టిట్యూట్ రోగులు అర్హులు కారు. న్యూ జెర్సీ స్టేట్ అటువంటి సర్వీస్‌ల కొరకు రీహాబిలిటేషన్ ఫెసిలిటీలకు రీఎంబర్స్ చేయదు.

అర్హత

దిగువ పేర్కొన్న సందర్భాల్లో ఒకవేళ వారు న్యూ జెర్సీ నివాసితులు కానప్పటికీ కూడా ఛారిటీ సంరక్షణ పొందడానికి రోగులు అర్హత కలిగి ఉండవచ్చు:

1) ఎలాంటి హెల్త్ కవరేజీ లేకపోవడం లేదా ఆసుపత్రి బిల్లులో కొంతభాగం మాత్రమే చెల్లించే కవరేజీ (బీమా లేకపోవడం లేదా తక్కువ బీమా ఉండటం);

2) ఏదైనా ప్రయివేట్ లేదా ప్రభుత్వ ప్రాయోజిత కవరేజీ కొరకు అర్హత లేకపోవడం ( మెడిక్ ఎయిడ్ వంటివి); మరియు

3) దిగువ వివరించిన విధంగా ఆదాయం మరియు అసెట్ అర్హత ప్రమాణాలను చేరుకోవడం

ఆదాయ అర్హత ప్రమాణాలు

Hackensack Meridian Health
JFK Medical Center

ఫెడరల్ ప్రావర్టీ లెవల్ ("FPL") యొక్క 200% కంటే తక్కువ లేదా సమానమైన స్థూల కుటుంబ ఆదాయం కలిగిన రోగుల కొరకు 100% ఛారిటీ సంరక్షణ కవరేజీ ఉంటుంది.

కుటుంబ స్థూల ఆదాయం FPL యొక్క 200% కంటే ఎక్కువ అయితే 300% కంటే తక్కువ లేదా సమానంగా ఉన్న రోగులు డిస్కౌంట్‌తో కూడిన సంరక్షణ పొందడానికి అర్హత కలిగి ఉంటారు.

<u>అసెట్ ప్రమాణం</u>

ఛారిటీ సంరక్షణలో అసెట్‌ల అర్హత అవధులు చేర్చబడతాయి వ్యక్తిగత ఆస్తులు $7,500 మించరాదు మరియు కుటుంబం ఆస్తులు సేవల యొక్క తేదీ సమయంలో $15,000 మించరాదు.

<u>నివాస ప్రమాణం</u>

అత్యవసర వైద్య పరిస్థితి కొరకు తక్షణ వైద్య సాయం అవసరమైన నాన్ న్యూ జెర్సీ పైరులకు కూడా ఛారిటీ కేర్ లభ్యం కావచ్చు.

ఛారిటీ సంరక్షణ మార్గదర్శకాలు న్యూ జెర్సీ రాష్ట్రం ద్వారా రూపొందించబడతాయి మరియు దిగువ వెబ్‌సైట్‌లో అదనపు సమాచారాన్ని పొందవచ్చు:

http://www.state.nj.us/health/charitycare/documents/charitycare_factsheet_en.pdf.

**<u>న్యూ జెర్సీ బీమా లేని డిస్కౌంట్ పబ్లిక్ లా *2008, C. 60* ("బీమా లేని డిస్కౌంట్")</u>**

న్యూ జెర్సీ బీమా లేని డిస్కౌంట్ బీమా లేని రోగులకు లభ్యం అవుతుంది.

**<u>నష్టపరిహార సంరక్షణ కార్యక్రమం</u>**

సంభావ్య అర్హత కలిగిన రోగులు అందరూ కూడా స్క్రీనింగ్ చేయబడతాయి మరియు ఛారిటీ సంరక్షణ సాయం కొరకు అప్లై చేయబడుతుంది లేదా నష్టపరిహార సంరక్షణ కార్యక్రమం కొరకు నేరుగా అప్లై చేయబడవచ్చు.

JFK నష్టపరిహార సంరక్షణ కార్యక్రమం బీమాచేయిన లేదా తక్కువ బీమా చేసి, పాక్షికంగా ఛారిటీ సంరక్షణ సాయానికి అర్హత కలిగిన న్యూజెర్సీ నివాసితులకు లభ్యం అవుతుంది. ఒకవేళ ఒక వ్యక్తి ఛారిటీ సంరక్షణ కొరకు అర్హత కలిగి ఉండి, 100% ఛారిటీ సంరక్షణ కవరేజీని అందుకోనట్లయితే, మిగిలిన మొత్తం కొరకు నష్టపరిహార సంరక్షణ డిస్కౌంట్ లభ్యం అవుతుంది.

ఛారిటీ సంరక్షణ కొరకు స్క్రీనిం గ్ చేయబడ్డ మరియు అర్హత లేని బీమా లేని వ్యక్తులు బీమాలేని/నష్టపరిహార సంరక్షణ కార్యక్రమానికి అర్హత కలిగి ఉంటారు.

## V. <u>ఆర్థిక సాయం కొరకు దరఖాస్తు చేయడం</u>

ఆర్థిక సాయం కొరకు అప్లై చేయడం లేదా పేమెంట్ ఏర్పాట్లను సెట్ చేయాలని అనుకునే రోగులకు సాయం చేయడం కొరకు JFK ఫైనాన్షియల్ ప్రతినిధులు ("ఫైనాన్షియల్ రిప్రజెంటేటివ్‌లు") అందుబాటులో ఉంటారు. రోగి అన్ని ఫెడరల్,

Hackensack Meridian *Health*
JFK Medical Center

స్టేట్ మరియు ఆసుపత్రి ఆర్థిక సాయం కార్యక్రమాలు మరియు ప్రక్రియల గురించి పూర్తిగా అర్థం చేసుకున్నా రని ధృవీకరించడం కొరకు ఫైనాన్షియల్ ప్రతినిధులు పనిచేస్తారు. విభిన్న రకాల ప్రభుత్వ కార్యక్రమాలకు అప్లై చేయడానికి మరియు ప్రక్రియ అంతటా కూడా ఎలా ప్రొసీడ్ అవ్వాలనే దానిపై సలహా ఇవ్వడంలో ఫైనాన్షి యల్ ప్రతినిధులు సాయపడతారు.

ఒకవేళ మీ కుటుంబం ఎలాంటి ప్రభుత్వ కార్యక్రమాలకు అర్హత లేనట్లయితే, ఛారిటీ సంరక్షణ కొరకు మీరు అర్హత ప్రమాణాలను కలిగి ఉన్నారా అని చూడటం కొరకు మా ఫైనాన్షియల్ ప్రతినిధులు మీ ఆర్థిక స్థితిని సమీక్షిస్తారు.

అప్లికేషన్ ప్రక్రియ:

ఆర్థిక సాయం కొరకు తాము అర్హత కలిగి ఉన్నట్లుగా విశ్వసించే రోగులు విధిగా ఆర్థిక సాయం అప్లికేషన్‌ని పూర్తి చేయాలి ("అప్లికేషన్"). తమ దరఖాస్తులకు సంబంధించి రోగులకు సాయం చేయడం కొరకు ఆర్థిక ప్రతినిధులు లభ్యం అవుతారు. దరఖాస్తులను ఫైనాన్షియల్ ప్రతినిధులతో వ్యక్తిగతంగా ఉండటం లేదా వ్యక్తిగతంగా పూర్తి చేసి, రివ్యూ మరియు ప్రాసెసింగ్ కొరకు ఫైనాన్షియల్ ప్రతినిధులకు సబ్మిట్ చేయాలి.

దరఖాస్తుదారాన్ని ఫైనాన్షియల్ ప్రతినిధులతో పూర్తి చేయాలని రోగి అనుకున్నట్లయితే, అపాయింట్‌మెంట్ షెడ్యూల్ చేయడం కొరకు వారు కాల్ చేయవచ్చు. ప్రత్యామ్నాయం గా, విచారించి మరియు సమాచారం పొందడం కొరకు అడ్మిటింగ్ డిపార్ట్‌మెంట్‌ని వారు సందర్శించవచ్చు.

ఫైనాన్షియల్ ప్రతినిధులు అర్హతను మదింపు చేయడం కొరకు అవసరమైన అన్నింటిని గురించి మరియు వర్తించే ప్రమాణాల గురించి రోగికి సమాచారం అందిస్తారు మరియు అవగాహన కల్పిస్తారు. అందువల్ల, ఆర్థిక అవసరాన్ని నిర్ధారించడం కొరకు వ్యక్తి, ఆర్థిక మరియు ఇతర చిల్లర సమాచారాన్ని మద్దతు ఇచ్చే సంబంధిత డాక్యుమెంట్‌ని రోగులు అందించాల్సి ఉంటుంది.

బీమా లేని రోగులకు, వారికి లభ్యం అయ్యే అన్ని ఆర్థిక కార్యక్రమాల గురించి అవహన కల్పించడంలో భాగంగా ఆర్థిక ప్రతినిధులు వారిని సందర్శించడం కొరకు అన్నివిధాలుగా ప్రయత్నిస్తారు. ఫైనాన్షియల్ ప్రతినిధులు దాని తరువాత రోగి మరియు/లేదా వారి కుటుంబాలతో పనిచేయడం కొనసాగిస్తారు.

దరఖాస్తును ఎక్కడ నుంచి పొందాలి:

ఈ FAP కింద ఆర్థి క సాయం పొందడం కొరకు దరఖాస్తు చేయాలని భావించే రోగులు మా వెబ్‌సైట్ నుంచి దరఖాస్తును పొందాలి: https://www.jfkmc.org/

(732) 321-7566 వద్ద బిజినెస్ ఆఫీసుకు కాల్ చేయడం ద్వారా దరఖాస్తుదారులు అభ్యర్థించవచ్చు.

దరఖాస్తు యొక్క పేపరు కాపీలు కూడా ఇక్కడ ఉండే అడ్మిషన్‌ల ఆఫీసులో లభ్యం అవుతాయి:

JFK మెడికల్ సెంటర్

JFK Medical Center
65 James Street
Edison, NJ 08820

65 జేమ్స్ స్ట్రీట్
ఎడిసన్, NJ 08820

సోమవారం నుంచి శుక్రవారం వరకు ఉదయం 8:30 – సాయంత్రం 5:00 వరకు మీకు సహాయం చేయడం ఫైనాన్షియల్ ప్రతినిధులు ఆన్‌సైట్‌లో ఉంటారు.

పూర్తి చేయబడ్డ అన్ని దరఖాస్తులను కూడా దీనికి మెయిల్ చేయాలి:

JFK Medical Center
Admissions Office
65 James Street
Edison, NJ 08820

JFK మెడికల్ సెంటర్
అడ్మిషన్స్ ఆఫీసు
65 జేమ్స్ స్ట్రీట్
ఎడిసన్, NJ 08820

ఆర్థిక సాయం నిర్ధారణలు సాధ్యమైనంత త్వరగా చేయబడతాయి, అయితే అభ్యర్థించబడ్డ తేదీ నుంచి పది (10) పనిదినాలు మించకుండా. ఒకవేళ తగినంత పేపర్‌వర్క్ అందించనట్లయితే, అభ్యర్థన అసంపూర్ణ అప్లికేషన్ వలే పరిగణించడం జరుగుతుంది.

అవసరమైన డాక్యుమెంటేషన్:

మీ కొరకు, మీ జీవితభాగస్వామి, మరియు 21 సంవత్సరాలు లేదా అంతకంటే తక్కువ వయస్సు ఉండే పిల్లల కొరకు దిగువ సమాచారం అవసరం అవుతుంది:

- అత్యంత ఇటీవల ఫెడరల్ టాక్స్ రిటర్న్‌లు (1040);
- వ్యక్తిగత గుర్తింపు, ఉదా. ప్రస్తుత డ్రైవర్ లైసెన్స్, సోషల్ సెక్యూరిటీ కార్డు, పుట్టిన సర్టిఫికేట్ లేదా పాస్‌పోర్ట్;
- చిరునామా రుజువు, అంటే యుటిలిటీ బిల్లు, టెలిఫోన్ బిల్లు లేదా పొందిన డేటా సర్వీస్‌ల నుంచి లీజు;
- సర్వీస్‌లు పొందిన తేదీతో సహా చెకింగ్, సేవింగ్స్, CD, IRA, 401K, స్టాక్ మరియు/లేదా బాండ్ స్టేట్‌మెంట్‌లు;
- సేవలు పొందిన/పొందనున్న తేదీకి ముందు వెంటనే మూడు నెలల కొరకు ఆదాయ డాక్యుమెంటేషన్. మొత్తం 13వారాల కొరకు పే రసీదు లేదా ఈ వారాల్లో ప్రతిదానికి విడిగా మీ స్థూల చెల్లింపులను పేర్కొంటూ లెటర్‌హెడ్‌పై మీ యజమాని నుంచి లేఖను మేం ఆమోదిస్తాం. ;
- ఒకవేళ మీరు స్వయం ఉపాధిని పొందుతున్నట్లయితే, మీ సేవల తేదీకి ముందు వెంటనే 3 నెలల కొరకు అకౌంటెంట్ ద్వారా తయారు చేసి మరియు సంతకం చేయబడ్డ లాభనష్టాల స్టేట్‌మెంట్ మాకు విధిగా కావాలి. ట్యాక్స్ రిటర్న్ మరియు బిజినెస్ బ్యాంకు ఖాతా కూడా తప్పనిసరి;
- ఒకవేళ మీకు భాగస్వామ్యం లేదా కార్పొరేషన్ ఉన్నట్లయితే, ప్రతి వారం పొందే వేతనంతో అకౌంటెంట్ నుంచి ఒక లేఖ మాకు విధిగా కావాలి. ట్యాక్స్ రిటర్న్ మరియు బిజినెస్ బ్యాంకు ఖాతా కూడా తప్పనిసరి;

- ఒకవేళ మీరు నిరుద్యోగ భృతిని పొందుతున్నట్లు యితే, మీ సర్వీస్ తేదీకి మూడు నెలల ముందు నుంచి లేదా వీక్లీ కంప్యూటర్ ప్రింటప్ నుంచి నిరుద్యో గ వివరాలతో పాటుగా అర్హతలేఖను దయచేసి మాకు అందించండి.

- ఒకవేళ మీరు సోషల్ సెక్యూరిటీని పొందుతున్నట్లు యితే, మీరు పొందుతున్న సేవల కొరకు మాకు మీ 'అవార్డ్' లేఖ అవసరం అవుతుంది.

- ఒకవేళ మీరు పెన్షన్ పొందుతున్నట్లుయితే, దయచేసి మీసేవల తేదీకి 3 నెలల ముందు లేదా పెన్షన్‌ని మీకు అందిస్తున్న కంపెనీ నుంచి మీ స్థూల నెలవారీ బెనిఫిట్‌లను పేర్కొనే స్టబ్‌లను దయచేసి అందించండి.

- ఒకవేళ మీరు మీ తల్లిదం డ్రులు, గర్ల్‌ఫ్రెండ్, బాయ్‌ఫ్రెండ్, స్నేహితుడు మొదలైన వారితో మీరు జీవిస్తున్నట్లుయితే, వారి యొక్క చిరునామా, ఫోన్ నెంబరు, మీతో సంబంధం మరియు మీరు వారిలో అక్కడ ఎంత కాలం నుంచి జీవిస్తున్నా రు అనేవి జాబితా చేయబడ్డ సంతకం చేయబడ్డ లేఖ మాకు అవసరం అవుతుంది.

- ఒకవేళ వర్తించినట్లుయితే, పిల్లల మద్దతు మరియు/లేదా భరణం సమాచారంతో సహా విడాకుల కాగితాల కాపీ మాకు అవసరం అవుతుంది; మరియు

- ఒకవేళ బిడ్డ వయస్సు 18-21 సంవత్సరాల మధ్య ఉండి మరియు పూర్తికాలపు కాలేజీ విద్యార్థి అయితే, లేదా ఒకవేళ 22 లేదా అంతకంటే ఎక్కువ వయస్సు ఉండి, పూర్తి కాలపు కాలేజీ విద్యార్థి అయినట్లుయితే, ప్రస్తుత మరియు గత సెమిస్టర్ కొరకు ఆర్థిక సాయం యొక్క డాక్యుమెంటేషన్‌ని దయచేసి అందించండి.

## VI. <u>విధానాలు</u>

ఛారిటీ సంరక్షణ కొరకు స్క్రీనింగ్ చేయడానికి ముందు, ఆసుపత్రి బిల్లులను చెల్లించగల ఏదైనా తృతీయ పక్ష బీమా ప్రయోజనాలు లేదా వైద్యసాయం కార్యక్రమాల కొరకు వారి సంభావ్య అర్హతను తెలుసుకోవడానికి దరఖాస్తుదారులను స్క్రీనింగ్ చేయాలి. ఏదైనా వైద్య సాయ కార్యక్రమం (ఉదా, మెడిక్‌ఎయిడ్, సోషల్ సెక్యూరిటీ) కొరకు అర్హత లేరని తెలుసుకోనంత వరకు రోగులు ఛారిటీ సంరక్షణ కొరకు అర్హులు కారు.

ఒకవేళ ఒక వ్యక్తి ఏదైనా ఇతర వైద్య సాయం కార్యక్రమాల కొరకు అర్హత లేనట్లుయితే, వారు ఛారిటీ సంరక్షణ కొరకు స్క్రీనింగ్ చేయబడతారు. ఒకవేళ రోగి 100% ఛారిటీ సంరక్షణ ప్రమాణాలను కలిగి ఉన్నట్లుయితే, బీమా లేని/ నష్టపరిహార సంరక్షణ కార్యక్రమాలు వర్తించవచ్చు( ఛార్జీలు అప్పటికే పూర్తిగా కవర్ చేయబడతాయి)

ఒకవేళ రోగి పాక్షిక ఛారిటీ సంరక్షణ కొరకు అర్హత కలిగి ఉన్నట్లుయితే, దానికి సంబంధించి నిర్ధారణ లేఖను రోగి అందుకుంటాడు (రాష్ట్ర మార్గదర్శకాల ప్రకారంగా ఇది ఒక సంవత్సరం చెల్లుబాటు అవుతుంది), నష్టపరిహార సంరక్షణ కార్యక్రమం కొరకు పాల్గొనే లేఖను కూడా అందుకుంటాడు. ఛారిటీ సంరక్షణ కొరకు అర్హత పొందని బీమా లేని వ్యక్తులు బీమాలేని/నష్టపరిహార సంరక్షణ కార్యక్రమానికి అర్హత కలిగి ఉంటారు.

Hackensack Meridian *Health*
JFK Medical Center

ఎలాంటి బీమా కవరేజీ లేదని ఒకవేళ రోగి క్లెయిం చేసినట్లయితే, ఆర్థిక సాయం కొరకు స్క్రీనింగ్ చేయడానికి ముందు "బీమా లేకపోవడం యొక్క అటెస్టేషన్" కొరకు సంతకం చేయాలని వారు కోరతారు. అదనంగా, ఒకవేళ తదుపరి వారికి బీమాని అందించినట్లయితే, ఇంతకు ముందు రిఫరల్ వలే నష్టపరిహార సంరక్షణ కింద ఇప్పటికే జరిగిన వాటికి మరియు/లేదా ప్రీసర్ట్ పొందలేదు మరియు/లేదా సకాలంలో ఫైలింగ్ లిమిట్‌లు అధిగమించిన సేవల యొక్క తేదీల కొరకు బిల్లింగ్ చేయబడదు. అన్ని రిఫరల్ మరియు/లేదా చికిత్సతో కొనసాగడానికి ముందు నెరవేర్చ బడ్డ పూర్వ బీమా ఆసక్తుల కొరకు సేవల యొక్క భవిష్యత్తు తేదీలు అవసరం లేదు.

ఒకవేళ ఒక రోగి బీమా కవరేజీని అందించినప్పటికీ, బెనిఫిట్‌లు పూర్తిగా వినియోగించుకోబడటం లేదా ఇవ్వాల్సిన సర్వీస్(లు)కొరకుఎలాంటి బెనిఫిట్‌లు లేనట్లయితే, కవర్ కాకపోవడానికి గల కారణాన్ని సూచిస్తూ'' కవర్ కాని నోటీస్' మీద సంతకం చేసేలా మరియు వ్యక్తిగత బాధ్యతను స్వీకరించాలని వారిని అడుగుతారు. నాన్ కవర్డ్ సర్వీస్‌ల కొరకు రోగులకు బీమాలేని/నష్టపరిహార సంరక్షణ కార్యక్రమం అందించబడుతుంది.
ఒకవేళ సర్వీస్ వారి ప్రస్తుత బెనిఫిట్ ప్యాకేజీ ద్వారా కవర్ కానట్లుగా తెలిసినప్పుడు రోగి బీమా కొరకు బిల్లింగ్ చేయాలని కోరినట్లయితే,బెనిఫిట్‌ల నిరాకరణ యొక్క వివరణ రోగి బాధ్యత వహించడని వివరించినప్పటికీ, కవర్ కదని ముందస్తుగా తెలియజేయడం వల్ల వారు వ్యక్తిగతంగా బాధ్యత వహిస్తారు.

పూర్తి చేయని అప్లికేషన్ కొరకు ప్రక్రియ:

తక్షణం FAP-అర్హత తెలుసుకోలేని ఘటనల్లో, ఫైనాన్షియల్ ప్రతినిధులు దరఖాస్తుదారుడి నుంచి అదనపు సమాచారాన్ని కోరవచ్చు. JFK దరఖాస్తుదారులకు మౌఖిక మరియు రాతపూర్వక నోటీస్ ఇస్తుంది, ఇది FAP-అర్హత తెలుసుకోవడం కొరకు అవసరమైన అదనపు సమాచారం/డాక్యుమెంటేషన్ మరియు అభ్యర్థించబడ్డ డాక్యుమెంట్‌లను అందించేందుకు రోగికి తగినంత సమయం (30 రోజులు) వ్యవధిని ఇస్తుంది. ఈ సమయంలో FAP అర్హత నిర్ధారణ చేసేంత వరకు కూడా పేమెంట్ పొందడంకొరకు ఇంతకు తీసుకోబడ్డ ఏవైనా ECAలను JFK, లేదా వారి తరఫున వ్యవహరించే ఏదైనా తృతీయపక్షం సస్పెండ్ చేస్తుంది.

పూర్తి చేయబడ్డ అప్లికేషన్ కొరకు ప్రక్రియ:

పూర్తి చేయబడ్డ అప్లికేషన్‌లు అందుకున్న తరువాత, JFK :

- ఆ వ్యక్తికి విరుద్ధంగా ఏదైనా ECAలు ఉన్నట్లయితే వాటిని సస్పెండ్ చేస్తుంది (JFK తరఫున ఎవరైనా తృతీయపక్ష పనిచేస్తున్నా కూడా ECAలను సస్పెండ్ చేయడం జరుగుతుంది);

- సకాలంలో FAP-అర్హత నిర్ధారణ చేయడం మరియు డాక్యుమెంట్ చేయడం; మరియు

- నిర్ధారణ మరియు నిర్ధాణ ప్రాతిపదికను రాతపూర్వకంగా బాధ్యతాయుతమైన పార్టీ లేదా వ్యక్తులకు నోటిఫై చేయడం.

ఆర్థిక సాయం కొరకు అర్హత కలిగిన వ్యక్తులకు అనుకూలంగా తెలుసుకోబడ్డది రాతపూర్వకంగా తెలియజేయబడుతుంది. IRC §501(r)కి అనుగుణంగా JFK వీటిని కూడా చేపడుతుంది:

Hackensack Meridian *Health*
JFK Medical Center

- బిల్లింగ్ సైకిల్‌ని అందించడం ద్వారా FAP-అర్హత కలిగిన వ్యక్తి బకాయి పడ్డ మొత్తం, ఆ మొత్తం ఏవిధంగా నిర్ధారించబడింది మరియు, ఒకవేళ వర్తించినట్లయితే AGBకు సంబంధించిన సమాచారాన్ని ఎలా పొందాలనే దానిని అందిస్తుంది;

- వ్యక్తి ద్వారా చేయబడ్డ ఏదైనా అదనపు పేమెంట్‌లన రీఫండ్ చేయడం; మరియు

- రుణాన్ని సేకరించడం కొరకు రోగికి విరుద్ధంగా ఇంతకు తీసుకోబడ్డ ఏవైనా ECAలను రివర్స్ చేయడం కొరకు JFK తరపున వ్యహరించే తృతీయపక్షాలతో పనిచేయడం కొరకు లభ్యం అవుతున్న అన్నిచర్యలను కూడా తీసుకోవాలి.

## VII. ఛార్జ్ చేసే మొత్తాలను లెక్కించడం కొరకు ప్రాతిపదిక

ఈ పాలసీ కింద పూర్తి లేదా పాక్షిక ఆర్థి క సాయం కొరకు FAP- అర్హత కలిగిన వ్యక్తులను ఛార్జ్ చేసే మొత్తాన్నిలెక్కించడం కొరకు ప్రాతిపదిక దిగువన ఉల్లేఖించబడింది.

### ఛారిటీ కేర్

ఒకవేళ రోగి ఛారిటీ కేర్‌కు అర్హత కలిగి ఉన్నట్లయితే, న్యూజెర్సీ డిపార్ట్‌మెంట్ ఆఫ్ హెల్త్ ఫీజు షెడ్యూలు ఉపయోగించడం ద్వారా రోగి యొక్క అవుట్ ఆఫ్ పాకెట్ ఖర్చులు తెలుసుకోబడతాయి (దిగువ చూపించబడింది)

| ఆదాయం శాతంగా<br>HHS పేదరికం ఆదాయ మార్గదర్శకాలు | రోగి ద్వారా చెల్లించాల్సిన ఛార్జీల శాతం |
|---|---|
| 200% కంటే తక్కువ లేదా సమానం | 0% |
| 200% కంటే ఎక్కువ అయితే 225% కంటే తక్కువ లేదా సమానం. | 20% |
| 225% కంటే ఎక్కువ అయితే 250% కంటే తక్కువ లేదా సమానం. | 40% |
| 250% కంటే ఎక్కువ అయితే 275% కంటే తక్కువ లేదా సమానం. | 60% |
| 275% కంటే ఎక్కువ అయితే 300% కంటే తక్కువ లేదా సమానం. | 80% |
| 300% కంటే ఎక్కువ | బీమా చేయబడని డిస్కౌంట్ రేటు లభ్యం అవుతుంది. |

`ఒకవేళ రోగులు 20% నుంచి 80% స్లైడింగ్ ఫీజు స్కేలులో ఉన్నట్లయితే వారు తమ స్థూల వార్షిక ఆదాయం యొక్క 30% అధికంగా వైద్య ఖర్చులకు అవుట్ ఆఫ్ పాక్యెట్ చెల్లింపులు జరిపేందుకు అర్హత కలిగి ఉంటారు (అంటే ఇతర

పార్టీల ద్వారా చెల్లించని బిల్లులు), అప్పుడు 30% అదనంగా ఉన్న మొత్తం ఆసుపత్రి సంరక్షణ చెల్లింపు సాయంగా పరిగణించబడుతుంది.

**~~బీమా చేయని డిస్కౌంట్/నష్టపరిహార సంరక్షణ కార్యక్రమం~~**

P.L. 89-97 (42.U.S.C.s.1395 et seq)కు అనుగుణంగా రోగికి అందించబడ్డ ఆరోగ్య సంరక్షణ సేవల కొరకు ఫెడరల్ మెడికేర్ కార్యక్రమాలు లేదా AGB (దిగువ ఉల్లేఖించబడ్డ విధంగా)కింద అనువర్తించే చెల్లింపు రేటు యొక్క 115% కంటే తక్కువకు ప్రాతినిధ్యం వహించే మొత్తం ఛార్జీ చేయబడుతుంది.

**~~నష్టపరిహార సంరక్షణ కార్యక్రమం~~**

**JFK మెడికల్ సెంటర్- నష్టపరిహార సంరక్షణ కార్యక్రమం**

JFK మెడికల్ సెంటర్ రోగులు రోగులు JFK నష్టపరిహార సంరక్షణ డిస్కౌంట్ పొందడానికి అర్హత కలిగి ఉంటారు, JFK or AGB (దిగువ ఉల్లేఖించిన విధంగా) ద్వారా ఇన్‌పేషెంట్ సర్వీస్‌ల కొరకు CMG ఆధారంగాను మరియు అవుట్‌పేషెంట్‌ల కొరకు APC లేదా థెరపీ ఫీజ షెడ్యూల్స్ ఆధారంగా మెడిరేర్ రీఎంర్స్ రేటు యొక్క 115% యొక్క తక్కువకు వారి స్వీయ చెల్లింపు బ్యాలెన్స్‌లు తగ్గించబడతాయి.

**జాన్సన్ రీహాబిలిటేషన్ ఇనిస్టిట్యూట్- నష్టపరిహార సంరక్షణ కార్యక్రమం**

జాన్సన్ రీహాబిలిటేషన్ ఇనిస్టిట్యూట్ రోగులు JFK నష్టపరిహార సంరక్షణ డిస్కౌంట్ పొందడానికి అర్హత కలిగి ఉంటారు, JFK or AGB (దిగువ ఉల్లేఖించిన విధంగా) ద్వారా ఇన్‌పేషెంట్ సర్వీస్‌ల కొరకు CMG ఆధారంగాను మరియు అవుట్‌పేషెంట్‌ల కొరకు APC లేదా థెరపీ ఫీజ షెడ్యూల్స్ ఆధారంగా మెడిరేర్ రీఎంర్స్ రేటు యొక్క 115% యొక్క తక్కువకు వారి స్వీయ చెల్లింపు బ్యాలెన్స్‌లు తగ్గించబడతాయి.

***AGB***

IRC §501(r)(5) కి అనుగుణంగా AGBని లెక్కించడం కొరకు JFK లుక్ బ్యాక్ విధానాన్ని ఉపయోగించుకుంటుంది. AGB % వార్షికంగా లెక్కిస్తారు మరియు 12 నెలల కాలంలో సర్వీస్ కొరకు మెడికేర్ ఫీజ + అన్ని ప్రయివేట్ ఆరోగ్య బీమాల కొరకు అనుమతించబడే అన్ని క్లెయింలు, ఈ క్లెయింలకు సంబంధించి అయ్యే స్థూల ఛార్జీల ద్వారా భాగించగా వచ్చిన దాని ఆధారంగా ఉంటుంది. AGB తెలుసుకోవడం కొరకు వర్తించే AGB % స్థూల ఛార్జీలకు వర్తించబడుతుంది. FK మెడికల్ సెంటర్ మరియు జాన్సన్ రీహాబిలేషన్ ఇనిస్టిట్యూట్ కొరకు AGB శాతాలు దిగువ పేర్కొన్నవిధంగా ఉంటాయి:

JFK మెడికల్ సెంటర్: 25%

జాన్సన్ రీహాబిలేషన్ ఇనిస్టిట్యూట్ 40%

ఈ FAP కింద ఆర్థిక సాయం కొరకు అర్హత ఉన్నట్లయితే ఒక వ్యక్తిని నిర్ధారించినట్లయితే ఏదైనా అత్యవసర లేదా ఇతర వైద్యపరంగా అవసరమైన ఆరోగ్య సంరక్షణ సేవల కొరకు AGBని మించి ఛార్జ్‌చేయరు. ఎవరైనా FAP-అర్హత

కలిగిన వ్యక్తులు ఎల్లప్పుడూ AGB కంటే తక్కువ లేదా ఈ పాలసీ కింద లభ్యం అయ్యే ఏదైనా డిస్కౌంట్ కింద ఛార్జ్ చేయబడతారు.

**VIII. విస్తృతంగా పబ్లిష్ చేయబడుతుంది.**

FAP, అప్లికేషన్ మరియు PLSలు అన్ని దిగువ వెబ్‌సైట్‌లో ఆన్‌లైన్‌లో లభ్యం అవుతాయి: https://jfkmc.org/patients-visitors/financial-resources

FAP యొక్క పేపరు కాపీలు, అప్లికేషన్ మరియు PLSలు ఎలాంటి రుసుము లేకుండా మెయిల్ ద్వారా లభ్యం అవుతాయి మరియు JFK యొక్క ఫెసిలిటీస్ అంతటా కూడా వివిధ ప్రాంతాల్లో లభ్యం అవుతాయి. దీనిలో కేవలం ఎమర్జెన్సీ రూమ్‌లు, రోగి రిజిస్ట్రేషన్ చెక్ ఇన్ ప్రాంతాలు మరియు బిజినెస్ ఆఫీసుకు మాత్రమే పరిమితం కాదు. JFK యొక్క రోగులు అందరికీ కూడా ఇన్‌టేక్ ప్రక్రియలో భాగంగా PLS యొక్క కాపీ అందించబడుతుంది. అత్యవసర పరిస్థితుల్లో రోగి అవసరమైన వైద్య సాయాన్ని పొందిన తరువాత రిజిస్ట్రేషన్ సమయంలో రోగికి PLS ఆఫర్ చేయబడుతుంది.

ఆర్థిక సాయం లభ్యం గురించి రోగికి సమాచారం అందించే సైన్‌లు లేదా డిస్‌ప్లేలు ఎమర్జెన్సీ రూమ్‌లు, రోగి రిజిస్ట్రేషన్ చెక్ ఇన్ ప్రాంతాలు, అడ్మిటింగ్ మరియు బిజినెస్ ఆఫీసు వంటి బహిరంగ ప్రదేశాల్లో బహిరంగంగా డిస్‌ప్లే చేయాలి.

సంవత్సరం పొడవునా సాగే కమ్యూనిటీ ఈవెంట్‌లు (ఉదా. ఆరోగ్య మేళాలు, స్క్రీనింగ్‌లు, అవగాహనా కార్యక్రమాలు మొదలైనవి) ల్లో JFK వద్ద లభ్యం అయ్యే ఆర్థిక సాయం గురించి కమ్యూనిటీ సభ్యులతో మాట్లాడటం ద్వారా ఆర్థిక సాయం లభ్యత గురించి కమ్యూనిటీ సభ్యులకు సమాచారం అందించడం కొరకు JFK అన్నిరకాల చర్యలు తీసుకుంటుంది.

JFK యొక్క FAP, అప్లికేషన్ మరియు PLSలు ఇంగ్లిష్ మరియు ఇంగ్లిష్‌లో పరిమితం నైపుణ్యం ఉన్న జనాభాల ("LEP") అంటే JFK ప్రాథమిక సర్వీస్ ప్రాంతంలోపు సర్వ్ చేయబడే కమ్యూనిటీ యొక్క 5%మంది వ్యక్తులు లేదా 1,000 కంటే తక్కువ మంది వ్యక్తులున్న భాషల్లో లభ్యం అవుతాయి.

JFK మెడికల్ సెంటర్ LEP వ్యక్తులు మరియు చెముడు ఉన్న రోగుల కొరకు ఉచిత ఇంటర్‌ప్రెటేషన్, అనువాదం మరియు గుర్తుల భాష సర్వీసులను అందిస్తుంది.

ముఖ్యమైన వైద్య చర్చల కొరకు లభ్యమవుతున్న దుబాషీ సేవలను ఉపయోగించుకునేందుకు మేం రోగులను ప్రోత్సహిస్తాం. రోగి సంరక్షణ చికిత్సలో ఏదైనా భాషలో సంక్లిష్టంగా ఉండగల వైద్యపదజాలం ఇమిడి ఉండవచ్చు. JFK మెడికల్ సెంటర్ ద్వారా చాలా భాషల్లో ఫోన్ దుబాషీ సేవలతో సహా దుబాషీ సేవలు లభ్యం అవుతాయి. కీలకమైన డాక్యుమెంట్‌లు మరియు సాధారణ రోగి కొరకు రోగి అవగాహన మెటీరియల్స్ యొక్క అనువాదం కూడా లభ్యం అవుతుంది.

ఒకవేళ మీకు దుబాషి, సైన్ భాష దుబాషి లేదా అనువాదకుడు అవసరం అయినట్లయితే, దయచేసి (732) 321-7566 ఎక్స్‌టెన్షన్ వద్ద రోగి ప్రతినిధిని సంప్రదించండి. లేదా సాయం కొరకు మిమ్మల్ని అడ్మిట్ చేసుకుంటున్న

క్లర్క్‌ని అడగండి.

ఒకవేళ అత్యవసరం అయితే, ASL రిఫరల్ సర్వీస్ (800) 275-7551 -- 24 గంటలు రోజు, వారానికి 7 రోజులపాటు మూడు గంటల్లోపు సైన్ భాష ఇంటర్‌ప్రెటేటర్‌ని అందిస్తుంది. ASL ద్వారా ఉపయోగించుకునే సేవలను రోగి నుంచి ఎలాంటి రుసుం వసూలు చేయదు. అయితే, రోగి యొక్క మరియు దుబాషి యొక్క పేరును రోగి రిప్రజెంటివ్ ఆఫీస్ వద్ద మీరు తెలియజేయాలని మేం కోరుతున్నాం తద్వారా ఉపయోగించుకున్న సేవలకు సంబంధించిన అవసరమైన చెల్లింపులను JFK మెడికల్ సెంటర్ చేస్తుంది.

**బిల్లింగ్ మరియు కలెక్షన్ ప్రాసెస్**

**I. <u>ఉద్దేశ్యం</u>**

అన్ని బిల్లింగ్, క్రెడిట్ మరియు కలెక్షన్ విధానాలు అనువర్తించే అన్ని ఫెడరల్ మరియు స్టేట్ చట్టాలు, నిబంధనల మార్గదర్శకాలు మరియు పాలసీలను పాటించేలా ధృవీకరించడానికి.

**II. <u>పాలసీ</u>**

బిల్లింగ్ మరియు కలెక్షన్ కార్యక్రమాలతో అనుగణ్యత మరియు ఖచ్చితత్త్వం కలిగిన JFK యొక్క పాలసీ. ఈ డాక్యుమెంట్‌లో పేర్కొనబడ్డ పక్రియలను పూర్తి చేయడం ద్వారా ఈ పాలసీలోని అన్ని ప్రమాణాలను చేరుకోవాలనే లక్ష్యం సాధించబడుతుంది. మా గోల్ సాధించడానికి బిజినెస్ ఆఫీసు, ఫైనాన్స్, ఇన్ఫర్మేషన్ సిస్టమ్‌లు మరియు వెండర్ మేనేజ్‌మెంట్ యొక్క పూర్తి సహకారం మరియు టీమ్ వర్క్ అవసరం అవుతుంది.

**III. <u>విధానాలు</u>**

రోగి యొక్క క్లెయిం వారి బీమా కంపెనీ ద్వారా ప్రాసెస్ చేయబడినప్పుడు, రోగి బాధ్యతను సూచిస్తూ JKF రోగికి బిల్లింగ్ పంపుతుంది. అదనంగా, ఒకవేళ రోగికి ఎలాంటి తృతీయపక్ష కవరేజీ లేనట్లయితే, వారి రోగి బాధ్యతను సూచించే బిల్‌ని వారు అందుకుంటారు. ఇది రోగి యొక్క మొదటి పోస్ట్ డిశ్చార్జ్ బిల్లింగ్ స్టేట్‌మెంట్.. ఈ స్టేట్‌మెంట్ మీద తేదీ ప్లికేషన్ మరియు నోటిఫికేషన్ పీరియడ్‌లను ప్రారంభిస్తుంది (పైన నిర్వచించిన విధంగా)

రోగి తన మొదటి పోస్ట్ డిశ్చార్జ్ బిల్లింగ్ స్టేట్‌మెంట్‌ని అందుకున్న తరువాత, JFK 3 అదనపు స్టేట్‌మెంట్‌లు ( 4 టోటల్ బిల్టింగ్ స్టేట్‌మెంట్‌లు, 28 రోజుల విరామంలో)మరియు 2 లేఖలను పంపుతుంది.

4 బిల్లింగ్ స్టేట్‌మెంట్‌ల తరువాత ఒకవేళ పేమెంట్ అందుకోనట్లయితే, ఒకవేళ 30 రోజుల్లోగా పేమెంట్‌లు అందుకోనట్లయితే అకౌంట్ కలెక్షన్ల కొరకు పంపబడుతుందని తెలియజేస్తూ JKF రోగికి లేఖను పంపుతుంది. అదనంగా, రోగి యొక్క ఖాతాను కలెక్షన్స్‌లోనికి ఉంచిన తరువాత తీసుకోదగ్గ ECAలు (పై నిర్వచించబడ్డవి)లు చేర్చబడతాయి. రాతపూర్వక నోటీస్‌లో PLS యొక్క కాపీ కూడా చేర్చబడుతంది.

ఒకవేళ రోగి మరణించినట్లుగా లేదా డెలివరీ చేయలేకపోవడం లేదా మరో చిరునామా కనుగొనబడినట్లుగా బిల్లింగ్ ఇన్‌వాయిస్‌లు రిటర్న్ చేయబడినప్పుడు ఫాలోప్ మరియు వాలిడేషన్ కొరకు అకౌంట్‌లు ప్రీ కలెక్షన్ స్టేటస్‌కు వెళతాయి.

కలెక్షన్‌లు

Wబిల్లింగ్ సైకిల్ లోపు JFK అకౌంట్‌లను ప్రీ కలెక్షన్‌ల కొరకు పంపవచ్చు. ఈ కాలవ్యవధిలోపు, JFK తరఫున వ్యవహరించే తృతీయపక్షాలు పేమెంట్ కలెక్షన్ కొరకు టెలిఫోన్ ద్వారా రోగులను సంప్రదించవచ్చు . అకౌంట్ ప్రీ కలెక్షన్ సైకిల్‌లో ఉన్నప్పుడు రోగికి విరుద్ధంగా ఎలాంటి ECAలు తీసుకోబడవు.

నోటిఫికేషన్ గడువు ముగిసిన తరువాత, JFK రోగి అకౌంట్‌లను కలెక్షన్ కొరకు పంపుతుంది. కలెక్షన్ ఏజెన్సీలు పేమెంట్‌లను కలెక్ట్ చేసే టెక్నిక్‌ల్లోల టెలిఫోన్ కాల్స్, లెటర్‌లు మరియు నిర్ధిష్ట ECAలుంటాయి. వారి యొక్క అన్నికార్యకలాపాలు కూడా బిల్లింగ్ సిస్టమ్ లోపల పూర్తిగా డాక్యుమెంట్ చేయబడతాయి మరియు కలెక్షన్ ఏజెన్సీలను పరిపాలించే అన్ని స్టేట్ నిబంధనల యొక్క అన్ని మార్గదర్శకాలు పాటించడం జరుగుతుంది.

ఒకవేళ కలెక్షన్ ఏజెన్సీలు తదుపరి విజయవంతం కానట్లయితే (180 రోజుల కాలపరిమితి మించకుండా) రోగి అకౌంట్ JFKకు రిటర్న్ చేయబడుతుం ది. అకౌంట్ రిటర్న్ చేయబడ్డ సమయంలో, కలెక్షన్ ఏజెన్సీ వారి యొక్క కార్యకలాపాలు మరియు రోగిని కమ్యూనికేట్ చేయబడ్డ కనుగొన్నవాటి యొక్క సపంపూర్ణ డాక్యుమెంట్‌తో పాటుగా JFKకు అకౌంట్ రిటర్న్ చేయబడ్డ తేదీని కూడా చేరుస్తుంది.

## IV. <u>IRC §501(r)(6)కు అనుగుణంగా</u>

IRC §501(r)(6)కి అనుగుణంగా, నోటిఫికేషన్ కాలం ముగియడానికి ముందు JFK ఎలాంటి ECAలను నిమగ్న ం చేయదు.

నోటిఫికేషన్ పీరియడ్‌కు అనంతరం ఒకవేళ ఒక వ్యక్తి యొక్క FAP అర్హత తెలుసుకోనట్లయితే లేదా ఫైనాన్షియల్ సాయం కొరకు ఆ వ్యక్తికి అర్హత లేనట్లయితే చెల్లించని బ్యాలెన్స్ కొరకు JFK, లేదా దాని తరఫున వ్యవహరించే ఏదైనా తృతీయపక్షం రోగికి విరుద్ధంగా ECAలు ప్రారంభించవచ్చు.

- వ్యక్తి గురించి ప్రతికూల సమాచారాన్ని కన్స్యూమర్ క్రెడిట్ రిపోర్టింగ్ ఏజెన్సీలు లేదా క్రెడిట్ బ్యూరోలకు రిపోర్ట్ చేయడం;
- వ్యక్తిగత ఆస్తిపై ధారణ ఉంచడం
- వ్యక్తి యొక్క అసలైన ఆస్తిపై ముందస్తు ముగింపు;
- వ్యక్తి యొక్క బ్యాంకు అకౌంట్ లేదా ఇతర వ్యక్తిగత ఆస్తిని జప్తు చేయడం లేదా స్తంభింప చేయడం;
- వ్యక్తికి విరుద్ధంగా సివిల్ యాక్షన్ తీసుకోవడం; మరియు
- వ్యక్తిగత వేతనాల నుంచి కోత విధించడం

నోటిఫికేషన్ కాలం తరువాత రోగి ఖాతాలపై ECAలను అమలు చేయడం కొరకు JFK తృతీయపక్షాలను వినియోగించవచ్చు. వ్యక్తి ఈ FAP కింద ఆర్థిక సాయం పొందగలడా లేదా అని తెలుసుకోవడం కొరకు అన్నివిధాలుగా చర్యలు తీసుకోబడ్డాయని వారు ధృవీకరిస్తారు మరియు ఏదైనా ECA ప్రారంభించడానికికనీసం 30 రోజుల ముందు వారు దిగువ చర్యలను చేపడతారు:

1. రోగికి రాతపూర్వక నోటీస్ ఇవ్వబడుతుంది ఇందులో:

Hackensack Meridian *Health*
JFK Medical Center

(a) అర్హత కలిగిన రోగుల కొరకు లభ్యం అవుతున్న ఆర్థిక సాయం సూచించబడుతుంది;
(b) సంరక్షణ కొరకు పేమెంట్ పొందడాన్ని JFK ప్రారంభించాలని అనుకుంటున్న ECA(లు) గుర్తిస్తుంది.
(c) ECAలు ప్రారంభించవచ్చనే దానికి సంబంధించిన డెడ్‌లైన్‌లను పేర్కొంటుంది.

2. రోగి ఈ రాతపూర్వక నోటిఫికేషన్‌తోపాటుగా PLS అందుకుంటాడు; మరియు

3. FAP గురించి మరియు ఆర్థిక సాయం అప్లికేషన్ ప్రక్రియతో పొందగల సాయం గురించి మౌఖికంగా తెలియజేయడం కొరకు అన్ని విధాలుగాచర్యలు తీసుకోబడతాయి.

JFK, మరియు వారి తరఫున వ్యవహరిస్తున్న తృతీయపక్ష వెండర్‌లు, అప్లికేషన్ దశలో ఈ పాలసీకింద సబ్మిట్ చేయబడ్డ లభ్యం అయ్యే ఆర్థిక సాయం చేయబడే అన్ని అప్లికేషన్‌లను ఆమోదిస్తాయి మరియు ప్రాసెస్ చేస్తారు.

Hackensack Meridian *Health*
JFK Medical Center

**అనుబంధం A:**
**JFK మెడికల్ సెంటర్ & జాన్సన్ రీహాబిలేషన్ ఇనిస్టిట్యూట్ ప్రొవైడర్ లిస్ట్**

JFK ఆర్థిక సాయం పాలసీ JFK మెడికల్ సెంటర్ మరియు జాన్సన్ రీహాబిలేషన్ ఇనిస్టిట్యూట్‌కు వర్తిస్తుంది. JFK మెడికల్ సెంటర్ మరియు జాన్సన్ రీహాబిలేషన్ ఇనిస్టిట్యూట్ వద్ద సేవలందించే కొంతమంది వైద్యులు మరియు ఇతర ఆరోగ్య సంరక్షణ ప్రదాతలు ఈ ఆర్థిక సాయం పాలసీని మరోవిధంగా అనుసరించాల్సిన అవసరం లేదు.

సర్వీస్ లైన్ ద్వారా ఆసుపత్రి ఫెసిలిటీస్‌ల్ అత్యవసర లేదా ఇతర వైద్యపరంగా అవసరమైన వైద్య సంరక్షణ సేవలు అందించే ప్రొవైడర్‌ల జాబితా దిగువన ఇవ్వబడింది.

**ఈ ఆర్థిక సాయం పాలసీ కింద కవర్ అయ్యే ప్రొవైడర్‌ల జాబితా:**

- అందించబడుతుంది.

**ఈ ఆర్థిక సాయం పాలసీ కింద కవర్ కాని ప్రొవైడర్‌ల జాబితా:**

- అందించబడుతుంది.